# ప్రత్యేక సమయ స్థానాలు

దేమాని వీరభద్రరావు

జమీందారు నృసింహ ప్రసాదు గారు ఎంతో ఉదారుడని ప్రసిద్ధి. ఏ సంగీతవిద్వాంసుడు వచ్చినా ఏ పండితుడు వచ్చినా, ఏ మల్లుడు వచ్చినా ఆయనఆదరం పొందకుండా వెళ్లినవాడు లేడు.

ఒకనాడు పదగంటలవేళ నౌకరు వచ్చి జమీందారుగారితో "బాబూ! తమదర్శనానికి ఎవరో దయచేశారు" అనిచెప్పగా "వెంటనే ప్రవేశపెట్టు" అన్నారు. వచ్చిన వ్యక్తిని ఆపాదమస్తకం పరీక్షించారు జమీందారుగారు. ఆరున్నర అడుగులమనిషి, మాసిన ఒక సిల్కు కండువా తలపాగాచుట్టుకున్నాడు. అక్కడక్కడ చిరిగి మోకాళ్ల వరకూ ఉన్న సిల్కుచొక్కా. వదులుగా పరాయి ధరించేడు. వయస్సు నలభైపైన ఉంటుంది. కొంచెం ముడుతలుపడినా,అందమైన ముఖం. వింత కాంతులు గ్రక్కేకళ్లు. వస్తూనే "నమస్కారం ప్రభూ" అన్నాడు.

"మీరెవరు?"

ప్రభూ! మా పూర్వీకులు చిత్తూరువాస్తవ్యులు. రాణా ప్రతాప్ ఆ దేశము విడిచిరాగానే మాపూర్వులు కూడా వచ్చేశారు.

"మీ పేరు?"

"సుధీర్ సింగ్."

"అయితే ప్రస్తుతం మావద్దగర మీరు కోరేది"

"మీ చెంత నుండటమే. మీకు అనుచరుడుగా ఉంటాను"

"మీరు అందుకైకోరేది ?"

"నెలకు రెండువందల రూపాయిలకు తక్కువ కాకుండా జీతం, తిండి బట్ట మొదలగు జీవితావసరములు."

జమీందారుగారికి చాలా ఆశ్చర్యం వేసింది. నియమితమైన పని లేకుండా కేవలం అనుచరుడుగాఉన్నందుకా ఇంత నెల జీతం, పోషణభారమూను! ఇందులో విశేషం ఉండకపోదని మనసుకు తట్టింది. "సరే సుధీర్ సింగ్. ఈ దినంనుండి నీవు మా అనుచరుడవే" అన్నారు.

జమీందారుగారు సుధీర్ సింగుకు "ఈపని చెయ్యి" అని చెప్పటం లేదు. సుధీర్ సింగు సూర్యోదయం కాక ముందే కాలకృత్యాలు తీర్చుకుని తన హోదాకు సరిపడిన దుస్తులు ధరించి, సింహద్వారందగ్గర అరుగుపై కూర్చుంటాడు. సుధీర్ ను ఎప్పుడైనా జమీందారుగారు, తన వెంట తీసుకువెళ్లటం కూడా ఉన్నది. రెండు నెలలు గడిచాయి. జమీందారుగారు సుధీర్ కు జీతం ఇచ్చేటప్పుడు కష్టమనిపించక పోలేదు. "ఈసోమరికెందుకింత జీతం దండగ?" అనిపించింది ఆయనకు.

ఒకసారి జమీందారుగారు మాటల సందర్భంలో ఈమాట సుధీర్ తో అన్నారు. "ప్రభూ! అందరూ, అన్నిచోట్లా, అన్నిసమయాల్లో రాణించరు. ప్రత్యేకసమయం,ప్రత్యేకస్థానంఉండాలి కొందరు రాణించటానికి" అన్నాడు సుధీర్. ఈమాటలు అంటుంటే సుధీర్ కళ్లల్లో ఏదోశక్తి దాగిఉన్నట్లు చూడగలిగారు. తిరిగి జమీందారుగారు ఆప్రసక్తి తేలేదు. అవుతున్న దండగలలో ఇదిఒకటి అని ఊరుకున్నారు.

ఆరునెలలు గడిచినాయి. సుధీర్

(47 వ పేజీ చూడుడు)

---

పని ఎక్కువై కాదు, నవ్వు ఎక్కువై. జిమ్ కూడా అలిసిపోయాడు. కాని అతని అలసటకు కారణం పని ఎక్కువ అవడమే. మావాటాయినక కొద్దిసేపట్లోనే అయిపోయింది. జిమ్ కు కాస్త విశ్రాంతి యిద్దామని అతన్ని కూర్చోబెట్టి మేము పనిచేశాము. తన్ను కష్టాల్లో ఆవిధంగా ఆదుకున్నందుకు జిమ్ ఎంతో కృతజ్ఞత తెలిపాడు. మా అంత మంచి పిల్లవాళ్లు భూలోకంలో ఉండరన్నాడు. నామటుకునాకుకూడా జిమ్ అంతకృతజ్ఞతగలమనిషి భూలోకంలో ఉండడనిపించింది. అతడు నీగ్రోఅయితేనేం ? అతనిశరీరం పైకి నల్లగా ఉంటేనేం? శరీరానికి లోపల మనంత తెల్లగానూ వుంటాడని నానమ్మకం.

(ఇంకావుంది)

# ప్రత్యేకసమయ స్థానాలు

(45 వ పేజీ తరువాయి)

దినచర్యలో మార్పులేదు. జమీందారుగారి కుమారుని వివాహం తల పెట్టారు. ప్రయత్నాలు భారీగా జరుగుతున్నాయి. పెండ్లికి సుమారు పాతికమైళ్ల దూరంలో ఉన్న ఒక గ్రామం వెళ్లాలి. సుమారు రెండు వందలమంది బళ్లల్లో వెళ్లటానికి నిశ్చయమైంది. జమీందారుగారు, జమీందారిణి, పెండ్లికుమారుడు కూర్చున్న బండి ముందు సాగుతున్నది. సుధీర్ బండిననుసరించి నడుస్తున్నాడు. వెనుక మిగిలిన బళ్లన్నీ వస్తున్నాయి.

"సుధీర్, ఎంత సేపు నడుస్తావు? ముందు కూర్చోకూడదా?" అన్నారు జమీందారుగారు.

"ప్రభూ, ఇదివరకంతా కూర్చున్నది చాలదా" అన్నాడు

ఈ సమాధానం కొంచెం నిర్లక్ష్యంగా తోచి జమీందారుగారు తిరిగి ఆ ప్రస్తావన తేలేదు.

బళ్లు ఒక చిట్టడవిలో ప్రవేశించాయి. జమీందారుగారు భార్యతో "ఈ ప్రదేశంలో రాత్రులు ఎవ్వరూ బళ్లతో వెళ్లటానికి సాహసించరు" అన్నారు.

"ఇంతమంది అనుచరులూ ఉన్నారు కదా! మనకేమి భయం?"

"సమయం వస్తేగదా తెలియాలి!"

ఇంతలో "ఆగు, ఆగు" అని పెద్ద పోలికేకలు వినబడ్డాయి. ఒక్కసారి అన్ని బళ్లూ ఆగిపోయాయి.

జమీందారువున్న బండిని నలభైమంది చుట్టుముట్టారు. వారిచేతుల్లో దివిటీలు, దుడ్డుకర్రలు ఉన్నాయి. సుధీర్ ఒకచేతిలోబల్లెం ఒకచేతిలో కత్తితో వీరవిహారం చేయటం ఆరంభించాడు. అందరూ బళ్లుదిగేరు. సుధీర్‌సింగు సాహసానికి ఆశ్చర్యపడుతూ నిలబడటం తప్ప, ఏమీ చెయ్యలేకపోయినారు. ప్రత్యేక సమయం ప్రత్యేకస్థానం అన్న మాటలు జమీందారుగారి చెవుల్లో ప్రతిధ్వనించినాయి. సుమారు ఒక గంటకాలం సుధీర్‌సింగు చుట్టుముట్టినవారి నెదుర్కొన్నాడు. దొంగలు పరుగుతీశారు. అతడే లేకపోతే ఆదినం ఆఖరి రోజయి ఉండేదనుకున్నారు జమీందారుగారు.

"సుధీర్! నీవంటివారికి ప్రత్యేక సమయం, ప్రత్యేకస్థానం ఉండాలి రాణించడానికి. నీవు నా ప్రాణదాతవు" అని ప్రశంసించారు. ★

---

శ్యంతో వాడి జట్కానే మాట్లాడి వాడికే టోపీ వేశారుట.

కాని, నాకుమాత్రం ఒక అనుమానం పీడిస్తూనేఉన్నది. 'ముట్టని బాడుగడబ్బులు చివరికి ముట్టినట్లు ఒప్పుకుని ఎలా వెళ్ళాడు?' అని. బావగార్ని అడిగాను.

"అవును మరి, నేను డబ్బులు ఇవ్వలేదని అతడు నిరూపించాలంటే జేబులోనుంచి పర్సు తీసి చూపించాలి. కాని, ఆపర్సు నాది కావటం చేత, నామెదుటే, అందరుండగా ఎలా బైటపెట్టగలడు? పాపం, అందుకనే డబ్బులుముట్టినట్టు ఒప్పుకుని బయటపడ్డాడు." అని బావగారు నవ్వారు.

"మొత్తానికి, బావగారు! 'దెబ్బకి దెబ్బ' భలేగా తీశారు లెండి!" అన్నాను నేను. ★

---

"అమ్మా! అమ్మా! వంటింట్లో పెద్దచప్పుడైంది. విన్నావా?"

"ఏం? ఏమయింది?"

"నాన్న నిచ్చెనఎక్కి అటకమీదనుంచి జాడీలు దింపుతున్నారుకదూ! నిచ్చెన కాస్తా పడిపోయింది. కిందఉన్న రాచిప్పలు మూడు పగిలి పోయినాయి."

"మీ నాన్న కేమీ దెబ్బలు తగలలేదుకదా!"

"లేదులే. అందుకని నీవు ఏమన్నా అంటావేమోనని నాన్న కిందికి దిగిరాకుండా అటకవాసం లేదూ! అదిపట్టుకొని అక్కడే వేలాడుతున్నారు."


డాన్క్యేక్ సెట్

వెల రు. 2-0-0

ఆంధ్రగ్రంథమాల, మద్రాసు.



బహుమతి రు. 500

(గవర్నమెంటు రిజిస్టర్డు)

తెల్ల వెండ్రుకలను పోగొట్టును

రంగులనుచూచి మోసపోవద్దు. అది తాత్కాలికము మాసువాసనగల "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది 60సం॥ల వయస్సువరకు వెండ్రుకలను నల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు చలవనిచ్చును. "ఉన్మాదము, తలనొప్పి" వగైరా జబ్బుల రానీయదు. "జ్ఞాపకశక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు. 3-8-0. 3 సీసాలు రు. 9-0-0 సగము నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0. 3 సీసాలు రు. 12/- పూర్తిగా నెరసివుంటే ఒక సీసా రు. 7/-లు 3 సీసాలు రు. 18/-లు. ఇది పనిచేయదని నిరూపించిన రు. 500/-

GENERAL LABORATARIES,
(H. O) P O Rajdhanwar, (H. Bagh).